TELANGANA RISING 2047

# T-SAT టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

డిసెంబర్ 2025


Vol. VIII, Issue 03















టి-సాట్ అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

E-Magazine from T-SAT NETWORK
TSAT.TV
DECEMBER 2025
Vol. VIII, Issue 03
http:softnet.telangana.gov.in



## ఇ-మ్యాగజైన్



వేగవంతమైన ప్రగతికి నిదర్శనం “విమానయానం”. చోదక శక్తికి చిహ్నంగా నిలచే విమానయానం సాంకేతిక పురోగతిలో గొప్ప చరిత్రను సృష్టించింది. ముఖ్యంగా ఆధునిక ప్రపంచంలో ప్రధాన భూమికను పోషిస్తోంది. సమాజం, సంస్కృతిపై గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తూనే ప్రపంచీకరణ, అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తోంది. సూపర్‌సోనిక్, హైపర్‌సోనిక్ ఎయిర్‌క్రాఫ్ట్ అభివృద్ధి, ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ సిస్టమ్‌లు, అటానమస్ ఫ్లైట్ టెక్నాలజీల అభివృద్ధితో సహా భవిష్యత్తులో విమానయానం అద్భుతమైన అవకాశాలను కలిగి ఉంది. ఆర్థిక వ్యవస్థతో పాటు ఉపాధి కల్పన, గగనతల రవాణా, ఆకాశమార్గ నిర్వహణ, వాణిజ్య, పౌర విమానయాన మౌలిక సదుపాయాలు, పర్యాటకం, శాస్త్రీయ పరిశోధనలు వంటివి వీటిల్లో అంతర్భాగం. ఈ నేపథ్యంలో ప్రతీ సంవత్సరం డిసెంబర్ 7న, ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఐక్యరాజ్యసమితి 1996లో దీనిని అంతర్జాతీయ దినోత్సవంగా అధికారికంగా గుర్తించింది. ప్రపంచీకరణకు గొప్ప సాధనంగా కొలిచే విమానయానం రానున్న రోజుల్లో సురక్షితమైన, సమర్థవంతమైన ప్రమాణాలను పాటిస్తూ మరింత గణనీయమైన అభివృద్ధిని సాధించగలదని కోరుకుందాం. విభిన్న పరిశ్రమలకు ఏకకాలంలో మద్దతునిస్తూ ఐక్యరాజ్యసమితి యొక్క స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా భద్రత, ఆవిష్కరణలపై దృష్టి కొనసాగిస్తుందని ఆశిద్దాం.

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- పాఠశాల విద్యా శాఖ: విద్యా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు
- స్ఫూర్తి: ఏ వృత్తిలో ఉన్నా మన మూలాల్ని మరువరాదు
- ఉపాధ్యాయ ఉద్యోగ అర్హత పరీక్ష: టి-సాట్ గైడెన్స్ పాఠాలు
- గ్రామీణ బ్యాంకు ఉద్యోగాలపై ప్రత్యేక అవగాహన తరగతులు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: శిక్షణా క్లాసులు
- కరంట్ అఫైర్స్: డిశంబర్ 2025 జనరల్ నాలెడ్జ్ అంశాలు
- దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: పిల్లల్లో పోషకాహార లోపాలు – పెరుగుదల
- మనోమిత్ర: సోషల్ మీడియా – డిజిటల్ మెంటల్ హెల్త్
- రైతుమిత్ర: వరి రకాలు-యాజమాన్య పద్ధతులు–సూచనలు
- వ్యవసాయం: యాసంగి వరి రకాలు – సాగు సూచనలు
- వచ్చే వారం టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న కార్యక్రమాలు


### పాఠశాల విద్యా శాఖ: విద్యా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు




తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా ప్రసారమవుతున్న విద్యా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా సోమవారం నాడు ఐదు, ఆరు తరగతుల మధ్య గణితం పాఠ్యాంశంలో వ్యత్యాసాలు, విద్యార్థులు తప్పనిసరిగా నేర్చుకోవలసిన విషయాలను, చిట్కాలను ఎస్సీఈఆర్టీ ఫ్యాకల్టీలు పిడిఎల్ గణపతి శర్మ, కె. శ్రీధరాచార్యులు, ఆర్ఎల్ఎన్ మూర్తి బోధించారు. విద్యార్థులు వేదికలపై మాట్లాడేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మంగళవారం నాటి కార్యక్రమంలో సైట్ ఉపాధ్యాయులు ఎమ్.కల్పన, టి.స్వర్ణలత, ఓయు ప్రొఫెసర్ ఎ.శ్రీనివాస్, జిజా టెక్నాలజీస్ డైరక్టర్ ఎమ్.స్టాన్లీ జోన్స్ వివరించారు. బుధవారం నాడు ఎస్సీఈఆర్టీ హిందీ ఫ్యాకల్టీలు డా.దుర్గేష్ నందిని, డా. మహమ్మద్ యాదుల్లా, నాజిమా ఎనిమిదవ తరగతి హిందీ పాఠ్యాంశంలోని యూనిట్లు, వాటి ప్రాముఖ్యతలను వివరించారు. గురువారం పదవ తరగతికి చెందిన తెలుగు పాఠ్యాంశాలపై అవగాహన కల్పించారు ఎస్సీఈఆర్టీ ఫ్యాకల్టీస్ యాసిన్ ముహమ్మద్, ఎల్.ఎమ్. ప్రసాద్, ఎ. భాను ప్రకాష్. శుక్రవారం ప్రసారమైన కార్యక్రమంలో హెల్త్ అండ్ హైజీన్, ఫైనాన్షియల్ లిటరసీ అనే అంశంపై సమగ్ర శిక్ష సభ్యులు కళ్యాణి రెడ్డి, కె.శ్రీనివాస్, ఆర్.శారద, డా.బి.అరుణ సుమన్, డా.ఎస్. శాంతాకుమారి అవగాహన కల్పించారు.

## TGTET

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఉపాధ్యాయ ఉద్యోగ అర్హత పరీక్ష కోసం సన్నద్ధం అవుతున్న ఔత్సాహిక అభ్యర్థులను ఉద్దేశించి టి-సాట్

Continued on page 02

## IBPS

ఐబిపిఎస్ నిర్వహిస్తున్న గ్రామీణ బ్యాంకులలోని ఆఫీసర్స్, క్లర్క్ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ ను అనుసరించి టి-సాట్

Continued on page 04

## AROGYAMITHRA

భారతదేశంలో పోషకాహారం, అతి పోషకాహార లోపాల వలన అనేక సమస్యలు వస్తున్నాయని సీనియర్ కన్సల్టెంట్

Continued on page 09

## MANOMITHRA

నేటి ఆధునిక యుగంలో టెక్నాలజీని అవసరానికి మించి ఉపయోగించడం, ముఖ్యంగా సోషల్ మీడియాను అతిగా

Continued on page 10

## RAITHUMITHRA

తెలంగాణలో గత సంవత్సరం వరి పంటను సుమారు 53 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారంటూ దానికి గల యాజమాన్య

Continued on page 10

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## స్ఫూర్తి: ఏ వృత్తిలో ఉన్నా మన మూలాల్ని మరువరాదు



సీనియర్ కళాకారుల పరిచయంతో తాను రంగస్థలం వైపు అడుగులు వేశానని రంగస్థల, టీవీ నటుడు, దర్శకుడు, నిర్మాత, నంది పురస్కార గ్రహీత బి.డి.ఎల్. సత్యనారాయణ అన్నారు. స్ఫూర్తి కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నప్పుడు సోదరుడు నాటకాలు వేయడం చూసి తాను కూడా నటన వైపు ఆకర్షితులయ్యానని, కళారంగంపై అభిరుచి కలిగిందని పేర్కొన్నారు. మనం ఏ వృత్తిలో ఉన్నా మన మూలాలను మరువరాదని అంటారు సత్యనారాయణ. చదువుకుంటే సమాజంలో గౌరవించబడతామని, జ్ఞానం పెరుగుతుందని, విలువలు తెలుసుకోగలమని గుర్తించి తాను ఉస్మానియా యూనివర్శిటీలో పీజీ డిప్లొమా ఇన్ థియేటర్ ఆర్ట్స్ చేశానని అన్నారు. ప్రారంభంలో రేడియో, దూరదర్శన్లలో నాటకాలు వేయడంతో పాటు దర్శకునిగా కూడా చేశానని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏ రంగంలో ఉన్నా క్రమశిక్షణ ఉండాలంటారు. మొదటి ప్రయత్నంలో విజయం సాధిస్తే ఆ ఆనందం చెప్పనలవి కాదు అని పేర్కొన్నారు సత్యనారాయణ.

## చరిత్రలో ఈ రోజు – డిసెంబర్ 01

- ప్రపంచ ఎయిడ్స్ దినం
- నాగాలాండ్ భారతదేశానికి 16 వ రాష్ట్రం గా అవతరించింది – 1963
- ప్రఖ్యాత పాత్రికేయుడు, కవి, సంపాదకుడు నార్ల వేంకటేశ్వరరావు జననం – 1908
- దశరత్ పటేల్ మరణం (భారతదేశం యొక్క మొట్టమొదటి బహుళ-క్రమశిక్షణా కళాకారుడు) – 2010
- డాక్టర్ భీమ్ సేన్ సచార్ జయంతి (స్వాతంత్ర సమరయోధుడు) – 1894
- కె హనుమంతయ్య మరణం (మైసూర్ రాష్ట్ర 2 వ ముఖ్యమంత్రి) – 1980
- నర్మదా బచావో ఉద్యమంతో పేరుగాంచిన సామాజిక ఉద్యమకారిణి మేధా పాట్కర్ పుట్టినరోజు – 1954
- భారతీయ రిపబ్లికన్ పార్టీ నాయకురాలు, అంబేద్కరువాది, దళిత సంక్షేమకర్త జెట్టి ఈశ్వరీబాయి జననం - 1918

## ఉపాధ్యాయ ఉద్యోగ అర్హత పరీక్ష: టి-సాట్ గైడెన్స్ పాఠాలు

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఉపాధ్యాయ ఉద్యోగ అర్హత పరీక్ష కోసం సన్నద్ధం అవుతున్న ఔత్సాహిక అభ్యర్థులను ఉద్దేశించి టి-సాట్ శిక్షణా కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతీ రోజు నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారం అవుతున్న అవగాహన తరగతులలో గత వారం క్లాసులను పరిశీలిద్దాం. ఇంగ్లీష్ పేపర్ 1లో టైప్స్ ఆఫ్ సెంటెన్సెస్ అండ్ క్వశ్చన్ టాగ్స్, ఒకాబ్లరీ, ప్రిపోజిషన్స్ అండ్ ఆర్టికల్స్, డిగ్రీస్ ఆఫ్ కంపేరిజన్ మొదలైన పాఠాలను నిపుణులు వివరించారు. కెమిస్ట్రీ పేపర్ 2లో మెటల్స్ అండ్ నాన్ మెటల్స్, కెమికల్ బాండ్, పీరియాడిక్ టేబుల్, మెటలర్జీ వంటి పాఠాలు ప్రసారమయ్యాయి. శిశు వికాసాభివృద్ధి కార్యక్రమంలో లెర్నింగ్-కాన్సెప్ట్-నేచర్, క్యారక్టర్స్ అండ్ ఫేక్టర్స్ ఆఫ్ లెర్నింగ్, పెర్సనాలిటీ థియరీస్ మొదలైన అంశాలను నిపుణులు బోధించారు. తెలుగు పేపర్ 1&2 లో భాషా – వివిధ భావనలు, భాషా నైపుణ్యాలు, ప్రణాళిక రచన – పాఠ్య గ్రంధాలు, వ్యాకరణ పరిభాష, సంధులు వంటి పాఠ్యాంశాలను సమగ్రంగా వివరించారు.




"విధి నిర్వహణను మించిన దేశ సేవ లేదు" - మహాత్మా గాంధీ

All Rights Re-
Continuation...

# TGTET

TG TET 2026 - PAPER-1 | English - Tenses | T-SAT

TG TET 2026 - PAPER-2 | Chemistry - Properties Of Matters And States| T-SAT

TG TET 2026 - PAPER-1&2 | Child Development Pedagogy - Personality | T-SAT

TG TET 2026 - PAPER - 1 | తెలుగు - మాతృభాషా, మాతృభాష బోధనా లక్ష్యాలు | T-SAT

TG TET 2026 - PAPER-1 | English - Types Of Sentences & Question Tags | T-SAT

TG TET 2026 - PAPER-2 | Chemistry - Metals And Non – Metals | T-SAT

TG TET 2026 - PAPER-1&2 | Child Development Pedagogy - Learning - Concept - Nature | T-SAT

TG TET 2026 - PAPER - 1 | తెలుగు - భాష - వివిధ భావనలు, స్వభావం, భాషా నైపుణ్యాలు తరగతిగది అన్వయం

TG TET 2026 - PAPER-1 | English - Vocabulary | T-SAT

TG TET 2026 - PAPER-2 | Chemistry - Chemical Bond | T-SAT

TG TET 2026 - PAPER-1&2 | Child Development Pedagogy - Characters and Factors of Learning | T-SAT

TG TET 2026 - PAPER - 1 | తెలుగు - ప్రణాళిక రచన - పాఠ్యగ్రంథాలు బోధనా పద్ధతులు | T-SAT

TG TET 2026 - PAPER-1 | English - Prepositions and Articles | T-SAT

TG TET 2026 - PAPER-2 | Chemistry - Periodic Table | T-SAT

TG TET 2026 - PAPER-1&2 | Child Development Pedagogy - Learning Theories | T-SAT

TG TET 2026 - PAPER - 1 | తెలుగు - నిరంతర సమగ్ర మూల్యాంకనం | T-SAT

TG TET 2026 - PAPER-1 | English - Degree of Comparision | T-SAT

TG TET 2026 - PAPER-2 | Chemistry - Physical and Chemical Change | T-SAT

TG TET 2026 - PAPER-1&2 | Child Development Pedagogy - Learning Theories (Pavlov, Skinner) | T-SAT

TG TET 2026 - PAPER - II | తెలుగు - అక్షర విభాగం | T-SAT

TG TET 2026 - PAPER-1 | English - Direct and Indirect Speech | T-SAT

TG TET 2026 - PAPER-2 | Chemistry - Metallurgy | T-SAT

TG TET 2026 - PAPER-1&2 | Child Development Pedagogy - Personality Theories (Part-1) | T-SAT

TG TET 2026 - PAPER - II | తెలుగు - వ్యాకరణ పరిభాష | T-SAT

TG TET 2026 - PAPER-1 | English - Active & Passive Voice, Idioms And Phrasal Verbs | T-SAT

TG TET 2026 - PAPER-2 | Chemistry - Atomic Structure | T-SAT

TG TET 2026 - PAPER-1&2 | Child Development Pedagogy - Personality Theories (Part-2) | T-SAT

TG TET 2026 - PAPER - II | తెలుగు - సంధులు (పార్ట్ -1) | T-SAT


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## గ్రామీణ బ్యాంకు ఉద్యోగాలపై ప్రత్యేక అవగాహన తరగతులు




ఐబిపిఎస్ నిర్వహిస్తున్న గ్రామీణ బ్యాంకులలోని ఆఫీసర్స్, క్లర్క్ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ ను అనుసరించి టి-సాట్ అవగాహన తరగతులను రూపొందించింది. నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారం చేస్తున్న అవగాహన పాఠాలు నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించడం జరిగింది. గత వారం ప్రసారం చేసిన కార్యక్రమాలలో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో భాగంగా టైమ్ అండ్ వర్క్, పార్టనర్షిప్, పెర్సెంటేజెస్, ట్రైన్స్, బోట్స్ అండ్ స్ట్రీమ్స్ పాఠ్యాంశాలను పరీక్షలకు అనుగుణంగా ప్రశ్నోత్తరాల తరహాలో నిపుణులు వివరించారు. రీజనింగ్ ఆప్టిట్యూడ్ లో కోడెడ్ ఇనీక్వాలిటీస్, మిక్సిడ్ సిరీస్ మొదలైన పాఠాలను బోధించారు. బ్యాంకింగ్ అవేర్నెస్ లో భాగంగా ఎవల్యూషన్ ఆఫ్ ఇండియన్ బ్యాంకింగ్ సిస్టమ్, నేషనలైజేషన్ ఆఫ్ బ్యాంక్స్, ఆర్ బి ఐ మానిటరీ పాలసీ, ఇండియన్ ఫైనాన్షియల్ సిస్టమ్ పాఠ్య భాగాలను సమగ్రంగా వివరించారు.

# IBPS

| |
|---|
| IBPS Crash Course - Quantitative Aptitude - Average (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - General English - Spotting Errors \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - Square Roots and Cube Roots \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Time and Work (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Reasoning Aptitude - Coded Inequalities (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Time and Work (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Reasoning Aptitude - Coded Inequalities (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Partnership \| T-SAT |
| IBPS Crash Course - Reasoning Aptitude - Odd man Out & Word man Out \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Percentages \| T-SAT |
| IBPS Crash Course - Reasoning - Mixed Series \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Trains \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - Evolution Of Indian Banking System \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - Nationalization Of Banks \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Boats & Streams \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - RBIS Monetary Policy (part-1) \| T-SAT |
| IBPS Crash Course - Banking Awareness - RBIS Monetary Policy (part-2) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: శిక్షణా పాఠాలు




ప్రతీ పోటీ పరీక్షకు పరిష్కారం చూపే అవగాహన తరగతులను "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్" శీర్షికన టి-సాట్ రూపొందించి ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. విషయ నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన శిక్షణా కార్యక్రమాలు ఔత్సాహిక అభ్యర్థులకు జ్ఞానాన్ని పెంపొందించడమే కాదు పోటీ పరీక్షల్లో వంద శాతం మార్కులు సాధించి ఆయా ఉద్యోగాలను పొందే అవకాశం ఉంది. టి-సాట్ గత వారం ప్రసారం చేసిన కార్యక్రమాలలో సామాజిక వెలి పాఠాంశంలో భాగంగా కులం-వెలి బహిష్కరణ, మహిళలు, ట్రాన్స్ జెండర్ సమస్యలను సమగ్రంగా నిపుణులు వివరించారు. తెలంగాణ ప్రాచీన చరిత్రలో కాకతీయులు, రేచర్ల పద్మనాయకులు, కుతుబ్ షాహీలు వంటి పాఠాలను విశ్లేషించారు నిపుణులు. ఇండియన్ జాగ్రఫీలో కాంటినెంట్స్, భారతదేశం – ఉనికి, ఫిజియోగ్రాఫిక్ డివిజన్స్ ఆఫ్ ఇండియా మొదలైన పాఠాలను వివరించారు. ఇండియన్ ఎకానమీలో ప్లానింగ్, ఇండియన్ ఫిస్కల్ సిస్టమ్, రివర్స్, శీతోష్ణస్థితి మొదలైన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

# GENERAL STUDIES

| |
|---|
| General Science - Biology - Vitamins \| Studies for All CE |
| Telangana History (Ancient) - Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-3) \| General Studies for All CE \| T-SAT |
| World Geography – Oceanography (సముద్ర శాస్త్రం) (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Indian Economy - Service Sector (సేవ రంగం) (Part - 2) \| General Studies for All Competitive Exams |
| Telangana History (Ancient) - Kakateeyulu (కాకతీయులు)(పార్ట్-4) \| General Studies for All CE \| T-SAT |
| World Geography - Continents (ఖండాలు) \| General Studies for All C.E \| T-SAT |
| Economy & Developments - Planning (Part-1) \|\| General Studies for all Competitive Exams \|\| T-SAT |
| Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-1) \| General Studies for All Competitive Exams |
| Economy & Developments - Planning (Part-2) \| General Studies for All Competitive Exams |
| Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-2) \| General Studies for All Competitive Exams |
| Telangana History (Ancient) - రేచర్ల పద్మనాయకులు \|\| General Studies for All CE \|\| T-SAT |
| Indian Geography - భారతదేశం - ఉనికి \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Social Exclusion - కులం - వెలి - బహిష్కరణ (పార్ట్-3) \| General Studies for All Competitive Exams |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-1) \|\| General Studies for All CE |
| Economy & Developments - Planning (Part - 3) \| General Studies for All Competitive Exams |
| Indian Geography - Location & Physical Setting of India (భారతదేశం - విస్తీర్ణం) \| GS for All \| T-SAT |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-2) \|\| General Studies for All CE |
| Social Exclusion - మహిళలు (పార్ట్-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |

"గెలుపు తపన దృఢంగా ఉన్న నిన్ను ఓటమి ఎప్పటికీ తాకలేదు" - అబ్దుల్ కలాం

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...


| |
|---|
| Indian Geography - Physiographic Divisions Of India (భారతదేశం - నైసర్గిక స్వరూపం) \| GS for All \|TSAT |
| Economy & Developments - Indian Fiscal System Budget(P-1) \|General Studies for All Competitive Exams |
| Indian Geography - Indian River System (భారతదేశం-నదులు) \| General Studies For All Competitive Exams |
| Economy & Developments - Indian Fiscal System Budget(P-2) \|General Studies for All Competitive Exams |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-3) \|\| General Studies for All CE |
| Social Exclusion - NCRB Report \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana History (Ancient) - కుతుబ్ షాహీలు (Kutub Shaheelu) (Part-4) \|\| General Studies for All CE |
| Indian Geography- Indian Climate (భారతదేశ శీతోష్ణస్థితి) (Part-1) \|\| GS for ALL \|\| T-SAT |
| Economy & Developments - FRBM Act (Budget), Finance Commission (Part-3) \| General Studies for All CE |

## చరిత్రలో ఈ రోజు – డిసెంబర్ 02

- అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన రోజు
- ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినం
- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్వాతంత్ర్య దినోత్సవం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన మర్రి చెన్నారెడ్డి మరణం – 1996
- ప్రపంచ కాలుష్య నియంత్రణ దినం
- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటయింది – 1985
- భారత దేశపు 8వ ప్రధానమంత్రిగా వి.పి.సింగ్ నియమితులైనారు – 1989
- బి. నాగి రెడ్డి (చిత్ర నిర్మాత) జన్మదినం – 1912
- దక్షిణ భారత చలనచిత్ర నటి సిల్క్ స్మిత జననం - 1960


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## కరెంట్ అఫైర్స్: డిసెంబర్ 2025 జనరల్ నాలెడ్జ్ అంశాలు




టి-సాట్ నెట్వర్క్ అందిస్తున్న కార్యక్రమాలే జనరల్ నాలెడ్జ్ తో కూడిన కరెంట్ అఫైర్స్ కార్యక్రమాలు. ప్రతీరోజుకు ఓ ప్రత్యేకత ఉంటుంది. వాటితో ప్రత్యేకంగా కార్యక్రమాలు రూపొందిస్తుంది. డిసెంబర్ మాసంలో ఒకటో తారీఖును మొదలయ్యే ప్రత్యేకతలతో ప్రారంభమై ముప్పై ఒకటో తారీఖు వరకూ, ఏ రోజు ప్రాముఖ్యత ఏంటి, ప్రస్తుతం దాన్ని ఏ థీమ్ తో నిర్వహిస్తున్నారు వంటి అంశాలను ఈ కార్యక్రమంలో తెలుసుకోవచ్చు. వీటిలో స్థానికంగా ఆ రోజుకు ఉండే ప్రాముఖ్యతలతో పాటు రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో వాటి ప్రాముఖ్యతలను తెలియజేస్తూ పోటీపరీక్షలు రాసే అభ్యర్థులతో పాటు సామాన్యులను సైతం ఆకట్టుకునేలా ఇవి రూపుదిద్దుకుంటాయి.

# CURRENT AFFAIRS

| |
|---|
| Current Affairs - Important Days (December 2025) \| T-SAT |
| Current Affairs - Telangana Regional Issues (November - 2025) \| T-SAT |
| Current Affairs - National Issues (November - 2025) (Part-1) \| T-SAT |
| Current Affairs - National Issues (November - 2025) (Part-2) \| T-SAT |
| Current Affairs - International Issues (November - 2025) (Part-1) \| T-SAT |
| Current Affairs - International Issues (November - 2025) (Part-2) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు – డిసెంబర్ 03

- భోపాల్ విషవాయు దుర్ఘటనలో 2259 మంది చనిపోయారు – 1984
- గొట్టిపాటి బ్రహ్మయ్య జన్మదినం (స్వాతంత్ర్య సమరయోధుడు) – 1889
- ప్రపంచ వికలాంగుల దినోత్సవం
- మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ జననం – 1884
- రామదేవి జన్మదినం (ఒరిస్సా గ్రాండ్ ఓల్డ్ లేడీ) – 1899
- నందలాల్ బోస్ (చిత్రకారుడు) పుట్టినరోజు – 1882
- ప్రసిద్ధ హాకీ ఆటగాడు, ధ్యాన్ చంద్ మరణం – 1979
- భారత్-పాకిస్తాన్ 3వ యుద్ధం ప్రారంభం – 1971
- భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఖుదిరామ్ బోస్ జన్మదినం – 1889
- ప్రముఖ హిందీ చలనచిత్ర నటుడు దేవానంద్ మరణం - 2011

"శత్రువు ఒక్కడైనా ఎక్కువే... మిత్రులు వందమంది ఉన్నా తక్కువే" - స్వామి వివేకానంద

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# ఔత్సాహిక నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ సమాచారం

## ఉద్యోగాలు :

- స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎగ్జామినేషన్ - 2026)- BSF, CISF, CRPF, SSB, ITBP, AR, SSF లో కానిస్టేబుల్(GD) పోస్టులు
- డిఫెన్స్ రిసెర్చ్ & డెవలప్మెంట్ ఆర్గనైషన్(DRDO)-సెంటర్ ఫర్ పర్సనల్ ట్యాలెంట్ మేనేజ్ మెంట్(CEPTAM)లో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్-బి, టెక్నీషియన్ -ఎ పోస్టులు
- సాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియాలో మెంబర్ టెక్నికల్ స్టాఫ్, ఏవో, అసిస్టెంట్, ఆఫీస్ అటెండెంట్ పోస్టులు
- ధార్వాడ్ - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అసిస్టెంట్ రిజిస్ట్రార్, జూనియర్ సూపరిండెండెంట్, టెక్నికల్ ఆఫీసర్, సీనియర్ ఇంజినీర్ తదితర పోస్టులు
- హైదరాబాద్ – సీఎస్ఐఆర్ – ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో టెక్నీషియన్ పోస్టులు
- వరంగల్ - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ (గ్రేడ్-1,2) తదితర పోస్టులు
- సీఎస్ఐఆర్ –సెంట్రల్ డ్రగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్  పోస్టులు
- ది ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లో జర్నలిస్ట్ ఆఫీసర్, హిందీ ఆఫీసర్  పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కస్టమర్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్, వీపీ వెల్త్, ఏవీపీ వెల్త్  పోస్టులు
- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ లో అసిస్టెంట్ సెక్రటరీ, అకౌంట్స్ ఆఫీసర్   పోస్టులు
- భారత్ డైనమిక్స్ లిమిటెడ్ లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ - హై కోర్ట్ ఫర్ ద స్టేట్ ఆఫ్ తెలంగాణలో సివిల్ జడ్జ్(జూనియర్ డివిజన్) పోస్టులు
- న్యూఢిల్లీ-గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(గెయిల్)లో చీఫ్ మేనేజర్, సీనియర్ ఇంజినీర్ తదితర పోస్టులు
- గువాహటి - ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో సీనియర్ రెసిడెంట్ పోస్టులు
- చెన్నై సీఎస్ఐఆర్ –సెంట్రల్ లెదర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో ప్రాజెక్ట్ అసోసియేట్, జూనియర్ రీసెర్చ్ ఫెలో, సీనియర్ అసోసియేట్ తదితర పోస్టులు
- ప్రభుత్వ రంగ సంస్థ – స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(సెయిల్)లో మేనేజ్ మెంట్ ట్రెయినీ పోస్టులు
- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(CBSC)లో గ్రూప్-A,B,C పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల. మొత్తం ఖాళీలు – 124, చివరి తేదీ: డిసెంబర్ 22,

## ప్రవేశాలు:

- సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్)లో ప్రవేశాలు
- ఆల్ ఇండియా మేనేజ్ మెంట్ అసోసియేషన్ – మేనేజ్ మెంట్ ఆప్టిట్యూట్ లో ఎంబీఏ ప్రవేశాలు


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## చరిత్రలో ఈ రోజు – డిసెంబర్ 04

- ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జననం – 1922
- భారతదేశ నౌకాదళ దినోత్సవం
- రసాయన విపత్తు నివారణ దినం
- ఉన్నవ లక్ష్మీనారాయణ (తెలుగు నవలా రచయిత & స్వాతంత్ర్య సమరయోధుడు) పుట్టినరోజు – 1877
- బల్వంత్ గార్గి పుట్టినరోజు (నాటక రచయిత) – 1916
- భారత 8 వ రాష్ట్రపతి రామస్వామి వెంకట్రామన్ జయంతి – 1910
- భారతదేశ 12వ ప్రధానమంత్రి, ఐ.కె.గుజ్రాల్ జయంతి – 1919
- తెలుగు నటి, మోడల్, కాస్ట్యూమ్ డిజైనర్ రేణు దేశాయ్ పుట్టినరోజు - 1981

### ఆరోగ్యమిత్ర: పిల్లల్లో పోషకాహార లోపాలు – పెరుగుదల




భారతదేశంలో పోషకాహారం, అతి పోషకాహార లోపాల వలన అనేక సమస్యలు వస్తున్నాయని సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డా. సి. అపర్ణ అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో “పిల్లల్లో పోషకాహార లోపాలు, పెరుగుదల” అనే అంశంపై డా. అపర్ణ మాట్లాడుతూ ఐరన్, వైటమిన్ డి, విటమిన్ డి12, విటమిన్ ఎ, హిమోగ్లోబిన్ తక్కువవడం, సూక్ష్మ పోషకాహార లోపంతో బాధ పడుతున్న వారు శిశు వైద్యులను సంప్రదిస్తూండటం సర్వ సాధారణమైందని అన్నారు. ఐరన్ లోపం వలన పిల్లల చదువు, దృష్టి, స్కూళ్ళలో వారి పనితీరుపై ఎలాంటి ప్రభావం చూపుతున్నది? ఎదువుదల సమస్యలను తల్లిదండ్రులు ఎలా గుర్తించాలి? హిడన్ హంగర్ అంటే ఏమిటి? ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని పిల్లల్లో ఎందుకు ఎక్కువగా కనిపిస్తుంది? పిల్లల ఎదుగుదల కోసం కుటుంబాలు రోజువారి జీవనశైలిలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి? మొదలైన విషయాలను సమగ్రంగా డా. అపర్ణ వివరించారు.

## చరిత్రలో ఈ రోజు – డిసెంబర్ 05

- తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత మరణం – 2016
- అబనీంద్రనాథ్ఠాగూర్ (చిత్రకారుడు) మరణం – 1951
- శ్రీ అరబిందో మరణం (తత్వవేత్త, యోగి, గురువు, కవి మరియు జాతీయవాది) – 1950
- ప్రముఖ పాకిస్తాన్ గజల్ గాయకుడు గులాం అలీ పుట్టినరోజు – 1940
- అమెరికన్ చలనచిత్ర నిర్మాత, దర్శకుడు వాల్ట్ డిస్నీ జననం – 1901
- తెలుగు సినిమా దర్శకుడు, నటుడు కొమ్మినేని శేషగిరిరావు వర్ధంతి - 2008

“ఆయుధాలకన్నా కోపమే చాలా ప్రమాదకరమైనది” – రమణమహర్షి

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## మనోమిత్ర: సోషల్ మీడియా – డిజిటల్ మెంటల్ హెల్త్




నేటి ఆధునిక యుగంలో టెక్నాలజీని అవసరానికి మించి ఉపయోగించడం, ముఖ్యంగా సోషల్ మీడియాను అతిగా వాడటం వలన ఎన్నో దుష్ప్రభావాలకు లోనవుతున్నామని కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, కె. దేవికా రాణి అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో "సోషల్ మీడియా, డిజిటల్ ప్రపంచం, మన మానసిక ఆరోగ్యంపై చూపుతున్న ప్రభావాలు" అనే అంశంపై దేవికా రాణి మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మొబైల్ ఫోన్ల వ్యసనం అందోళనకు గురి చేస్తున్నదని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో సోషల్ మీడియాను అవసరం కోసం ఉపయోగించాలి తప్ప ప్రతికూల దృక్పధంతో అతిగా వాడితే అది వ్యసనంగా మారి ఎన్నో చెడు ఆలోచనలకు దారి తీస్తుందని వివరించారు. వయసుతో నిమిత్తం లేకుండ ప్రతీ ఒక్కరూ దీనికి గురవుతున్నారని, అలా భయానికి, మానసిక ఆందోళనలకు లోనవుతున్న వ్యక్తులు మాలాంటి సైకాలజిస్టులు వద్దకు వస్తున్నారని, వారికి మేము కౌన్సిలింగ్ చేసి పంపిస్తామని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు – డిసెంబర్ 06

- భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ మరణం – 1956
- హోమ్ గార్డ్స్ రైజింగ్ డే
- కరసేవకులు అయోధ్య లోని బాబ్రి మసీదు ను ధ్వంసం చేసారు – 1992
- ఫిన్లాండ్ స్వాతంత్ర్య దినోత్సవం – 1917
- ప్రముఖ తెలుగు సినిమా నటి సావిత్రి జననం – 1936
- తెలుగు చిత్ర నిర్మాత దేవి వరప్రసాద్ జయంతి – 1943
- జర్మనీకి చెందిన భాషావేత్త, బహుభాషాకోవిదుడు మాక్స్ ముల్లర్ జననం - 1823

## రైతుమిత్ర: వరి రకాలు-యాజమాన్య పద్ధతులు–సూచనలు



తెలంగాణలో గత సంవత్సరం వరి పంటను సుమారు 53 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారంటూ దానికి గల యాజమాన్య పద్ధతుల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. రమ్య రాథోడ్ తెలియజేశారు. ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించే వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని "వరి రకాలు - యాజమాన్య పద్ధతులు" అనే అంశంపై మాట్లాడుతూ వరి పంటకు అనువైన నేలలు ఏమిటో తెలిపారు. వరి పంటలో వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు, విత్తనోత్పత్తి, విత్తన శుద్ధి యాజమాన్యం పద్ధతులు, మట్టి పరీక్షలు, ధాన్యం నిల్వ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే ఎలాంటి వరి రకాలను వేయాలో, పంటకు అనువైన రసాయన ఎరువులు వాడటం ద్వారా ఎక్కువ లాభం పొందవచ్చునని రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

"అహంకారం విడిచిపెట్టి చూస్తే చుట్టూ ఉన్న ఆనందం మనకు కనిపిస్తుంది" - మదర్ థెరిస్సా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## వ్యవసాయం: యాసంగి వరి రకాలు – సాగు సూచనలు




యాసంగి సీజన్ లో వరి ప్రధాన పంట అని, నీటి వసతిని బట్టి దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిగ రకాలను ఎంపిక చేసుకోవాలని రాజేంద్రనగర్, వరి పరిశోధన కేంద్రం, ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త డా. బి. లక్ష్మీ ప్రసన్న అన్నారు. శనివారం టి-సాట్ వేదికగా జరిగిన రైతుమిత్ర కార్యక్రమంలో "యాసంగి వరి రకాలు–సాగు సూచనలు" అనే అంశంపై మాట్లాడుతూ నారుమడి సమయంలోనే అన్ని రకాల యాజమాన్య పద్ధతులు పాటిస్తే తెగుళ్ళు, పురుగుల బెడద ఉండదని అన్నారు. ఎరువుల యాజమాన్యం సరైన పద్ధతిని పాటించాలని ముఖ్యంగా నైట్రోజన్, ఫాస్పరస్, పొటాష్ ఎరువులతో పాటు జీవన ఎరువులైన వర్మీ కంపోస్ట్, గోమయ ఖాద్యం, గ్రీన్ మాన్యూర్ వాడితే నేలకు పోషకాలు లభిస్తాయని, పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు – డిసెంబర్ 07

- అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం (ICAO)
- భారత సాయుధ దళాల పతాక దినోత్సవం
- హైదర్ అలీ (సుల్తాన్) మరణం – 1782
- ఐక్యరాజ్యసమితి అధికారిక చిహ్నాన్ని ఆమోదించారు – 1946
- భారతదేశం లో పోలీసు వ్యవస్థ ను ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టింది – 1792
- ప్రముఖ భారత ఆధ్యాత్మిక గురువు ప్రముఖ్ స్వామీ మహరాజ్ జననం – 1921
- తెలుగు సినిమా హాస్యనటుడు ధర్మవరపు సుబ్రహ్మణ్యం మరణం - 2013







All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

డిశంబర్ 08th

Rythumithra

04:00PM – 05:00PM

డిశంబర్ 10th

Saagu Chattalu

04:00PM – 05:00PM

డిశంబర్ 11th

MANO MITHRA

04:00PM – 05:00PM

డిశంబర్ 12th

Aarogya Mithra

04:00PM – 05:00PM

డిశంబర్ 06th

Vyavasayam

04:00PM – 05:00PM

డిశంబర్ 14th

Spoorthy

11:00AM – 12:00PM



“పతనానికి కారణమైన సోమరితనాన్ని విడచి నేర్చుకునేవారు ఎప్పుడూ ఉన్నతంగానే ఉంటారు” - రామకృష్ణ పరమహంస

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| డిశంబర్ 09th Horticulture 04:00PM – 05:00PM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు DR. BRAOU<br>02:00PM – 03:00PM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు<br>TEACHER ELIGIBILITY TEST 2026<br>05:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు<br>IBPS/RRB<br>07:00PM – 08:00PM<br>08:00PM – 09:00PM | డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు<br>TEACHER ELIGIBILITY TEST 2026<br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు IBPS/RRB<br>07:00AM – 08:00AM 08:00AM – 09:00AM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 12 వరకు SIET<br>09:30AM - 10:00AM 10:00AM - 10:30AM<br>12:00PM - 12:30PM 01:30PM - 02:00PM<br>02:00PM - 02:30PM 03:00PM - 03:30PM<br>03:45PM - 04:15PM<br>డిశంబర్ 14th AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>డిశంబర్ 14th MANOMITHRA 12:00PM – 01:00PM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు DR. BROAU<br>12:30PM – 01:30PM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు CURRENT AFFAIRS<br>03:10PM – 03:35PM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>డిశంబర్ 08 నుంచి డిశంబర్ 14 వరకు OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM<br>డిశంబర్ 08st Spoorthy 07:00PM – 08:00PM |

T-SAT టైమ్స్ E-Magazine from T-SAT NETWORK

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation;

B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork
Follow us on X https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET